జగద్గిరిగుట్ట శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరిగిన హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్టలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి కృప ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ట్రస్ట్ చైర్మన్ రేగూరి ప్రవీణ్ కుమార్‌గుప్తా, గౌరవ చైర్మన్ కాచం కై లాసం గుప్తా, ప్రెసిడెంట్ ఉప్పల రమేష్‌గుప్తా, చైర్మన్ నీతి శంకర్‌గుప్తా, కమిటీ సభ్యులు లక్ష్మణరావు గుప్తా, మహంకాళి సురేష్‌గుప్తా, యాద నరేందర్ గుప్తా, గంజి స్వామి గుప్తా, అంగడి సత్యనారాయణ గుప్తా, లక్ష్మీ నరసయ్య గుపో్త, శేర్విరాల కృష్ణమూర్తి గుపో్త, పులి జిల్లా నరసింహులు గుప్తా, గజ్జి ఉపేందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

◆ అయోధ్యనగర్‌లోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నదీమ్ రాయ్, యేసు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

◆ సుభాష్‌నగర్ డివిజన్ రామ్‌రెడ్డినగర్‌లోని శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో నిర్వహించిన శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవీ నవగ్రహ ఆలయ వార్షికోత్సవానికి వ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరుకాగా వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు బాలరాజ్‌గుప్తా, వామన్‌గుప్తా, చంద్రమౌళి గుప్తా, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తారమ్మ దేవి ఆశీస్సులు అందరిపై ఉండాలి

జగద్గిరిగుట్ట: గాజులరామారం చిత్తారమ్మ దేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్మించిన షెడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ ప్రజల ఇలవేల్పు అయినా చిత్తారమ్మ ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు కూడా కృషి చేస్తున్నారని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్, కేకేఎం ట్రస్టు చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్, బాలరాజు, ఇంద్రసేనారెడ్డి, ఇంద్రసేనాగుప్తా, పెంటారెడ్డి, నర్సింహ, అక్మణ్, సత్తయ్య, శ్రీరాములు, ప్రభుగౌడ్, క్రిష్ణారెడ్డి, శంకర్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



షెడ్డును ప్రారంభిస్తున్న కూన శ్రీశైలంగౌడ్

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం



అయోధ్యనగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అన్నదానం చేస్తున్న ప్రతాప్

కుత్బుల్లాపూర్: జీడిమెట్ల డివిజన్ అయోధ్యనగర్‌లోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ డీసీసీ అధ్యక్షుడు కె.ఎం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీవిరాట్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య చారి, ముఖ్య సలహాదారులు బాలరాజ్ చారి, సలహాదారులు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుభాష్‌చారి, ఉపాధ్యక్షులు రమేష్ చారి, వీరేశం చారి, సంయుక్త కార్యదర్శి నారాయణచారి, కోశాధికారి ఆంజనేయులు చారి, నాయకులు బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

జగద్గిరిగుట్ట: షాపూర్‌నగర్ వాసవీ క్లబ్, వాసవీ వనిత క్లబ్ సంయుక్తంగా డాన్టు డస్క్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఆర్యవైశ్య శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం షాపూర్‌నగర్ అధ్యక్షుడు వాసా శ్రీనివాస్‌కి స్టీల్ నేమ్ ప్లేట్ అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నారాయణ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంధులకు చేతి కర్రలు, వీధి వ్యాపారులకు గొడుగులు, పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు.

'కార్మికులకు అండగా ఐఎన్‌టీయూసీ ఉంటుంది'

కుత్బుల్లాపూర్: కార్మికులకు ఐఎన్‌టీయూసీ అండగా ఉంటుందని కార్మికనేత ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నార. ఇటీవల కుత్బుల్లాపూర్ చౌరస్తాలో ఆర్‌కే ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన బస్సు వెనుక నుంచి ఆటోను ఢీకొట్టడంతో తునాతునకలైంది. దీంతో ఆటో యజమాని మదన్‌గౌడ్‌ను ఆశ్రయించడంతో ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యంతో మాట్లాడి రూ.95 వేల నష్టపరిహారంగా ఇచ్చేందుకు ఒప్పించారు. సదరు మొత్తాన్ని ఆదివారం షాపూర్‌నగర్‌లోని కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు రాంబాబు, బల్కంపేట్ గురుద్వార సెక్రటరీ సుమిత్‌సింగ్, బల్కంపేట టెంపుల్ బోర్డు మెంబర్ గిరియాదవ్ తదితరులు ఉన్నారు.